నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం 26 డిసెంబర్ 2023 పేజీలు 8
పల్నాడు జిల్లా

## వైసీపీ శ్రేణుల్లో అసంతృప్తిపై
# అంతర్మధనం..!!

అలకలు..చీత్కారాలు..అసంతృప్తి వెరసి పాలక వైసిపిపై స్వంత కేడరే ఆగ్రహావేశాలు వెళ్ళగక్కుతోంది.ప్రజల మౌళిక సదుపాయాలతోపాటుగా, కోట్లాది రూపాయాలు సంక్షేమానికి వెచ్చిస్తోన్న వైసిపి సర్కార్ స్వంత కేడర్‌ను మాత్రం సంతృప్తి పరచలేకపోతున్నారు..ఎక్కడుందీ లోపం.. పాలనలోనా.. నేతలపైనా.., అర్ధం కాక వైసిపి అధిష్టానం తలలు పట్టుకుంటోంది.ఇప్పటికే అనేక అంశాలపై కొంత మైలేజిని పోగొట్లుకున్న వైసిపి స్వంత కేడరే కాడి కిందకు వేస్తే పరిస్థితి ఏమిటన్న భావన ఇటు వైసిపి అధినేతలోను.. అటు ఎమ్మెల్యేలోను నర్మగర్భంగా కనిపిస్తోంది. ఈ నేపధ్యంలో కేడర్‌లోని అసంతృప్తి కారణం తెలుసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. అదే విధంగా విజయమే లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు బలపడకుండా సామ ,దాన,దండోపామఅయాన్ని వినియోగించే యోచనలో కూడా ఉన్నట్లు సమాచారం అందుతోంది.

- పాలనలోనా..! నేతల్లోనా..?
- ఆదాయ మార్గాలు బడానేతల పరం
- ఆదాయం ఇచ్చే మద్యం షాపులు సైతం సర్కారే
- నవరత్నాలలో నేతలకు దక్కని పెత్తనం
- వాలంటీర్లు,సచివాలయ ఉద్యోగులే గ్రామాల్లో కింగ్స్
- పాత వారికి స్వస్తి .. కొత్త వారు రంగంలోకి
- ప్రత్యర్థులపై సామ,దాన,దండోపాయమా..?
- విజయమే లక్ష్యంగా వైసిపి వ్యూహాత్మక ఎత్తుగడలు



నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

అలకలు.. చీత్కారాలు.. అసంతృప్తి వెరసి పాలక వైసిపిపై స్వంత కేడరే ఆగ్రహావేశాలు వెళ్ళగక్కుతోంది.ప్రజల మౌళిక సదుపాయాలతోపాటుగా, కోట్లాది రూపాయాలు సంక్షేమానికి వెచ్చిస్తోన్న వైసిపి సర్కార్ స్వంత కేడర్‌ను మాత్రం సంతృప్తి పరచలేకపోతున్నారు.నాలుగున్నర ఏళ్ళ పాలనలో ఎన్నో మైలు రాళ్ళను అధిగమించిన వైసిపి ప్రభుత్వం స్వంత కేడర్‌ను విస్మరించిందన్న భావన వ్యక్తమవుతోంది.ఎక్కడుందీ లోపం..పాలనలోనా.. నేతలపైనా.. అర్థం కాక వైసిపి అధిష్టానం తలలు పట్టుకుంటోంది.ఇప్పటికే చంద్రబాబు అరెస్టు నేపధ్యంలో కొంత మైలేజిని పోగొట్టు కున్న వైసిపి స్వంత కేడరే కాడి కిందకు వేస్తే పరిస్థితి ఏమిటన్న భావన ఇటు వైసిపి అధినేతలోను..అటు ఎమ్మెల్యేలోను నర్మగర్భంగా కనిపిస్తోంది.ఈ నేపధ్యంలో కేడర్‌లోని అసంతృప్తి కారణం తెలుసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.2012లో వైసిపి ఆవిర్భావం నుంచి పనిచేసిన అనేక మంది కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులు 2014లో వైసిపి అధికారంలోకి వస్తుందని భావించారు. అయితే అప్పుడు అధికారంలోకి రాలేదు. ఈనేపధ్యంలో అప్పటి వరకు పార్టీ కోసం కొందరు ఆర్థికంగా కృడా పార్టీ కోసం ఖర్చు చేశారు. 2014లో పార్టీ అధికారంలో రాకపోయినప్పటికీ 2019లో ఖచ్చితంగా వస్తుందని భావించిన అనేక మంది కార్యకర్తలు, నాయకులు శక్తి వంచన లేకుండా పని చేశారు. వైసిపి అధికారం లోకి వచ్చింది. అయితే సహజంగా ఆలోచిస్తే ఏ పార్టీ అధికారంలో ఉన్నా బెల్టు షాపులు, మద్యం షాపులు, ఇసుక లాంటి ఆదాయ వనరులు, వ్యాపారాలు అధికారంలో ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తలే చేసుకునే వారు.అయితే వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత పాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకురావటంతో నేతలు, కార్యకర్తలకు పనులు లేకుండా పోయాయి. దీనికి తోడు వాలంటీర్ల

మిగతా 3వ పేజీలో



## వైభవంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చిలకలూరిపేటలోని ఈస్ట్ క్రిష్టియన్ పేటలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలు వర్గాల వారు బాగుండాలని సందర్భంగా యేసుక్రీస్తును వేడుకున్నారు. ఈ పలువురు నాయకులు పాల్గొన్నారు.

–చిలకలూరిపేట, మేజర్ న్యూస్

## క్రిస్మస్ ప్రార్ధనలలో పాల్గొన్న
# మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు చర్చిలలో సోమవారం జరిగిన ప్రత్యేక క్రిస్మస్ వేడుకల్లో మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. చర్చిలో నిర్వహించిన ప్రార్ధనలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక రక్షకుడిగా భూమి మీద ఆయన అవతరించారన్నారు. శాంతి, ప్రేమ, క్షమ అనే గుణాలు అలవాటు చేసుకున్న వారే నిజమైన క్రైస్థవులుగా పిలువబడతారన్నారు. ఏ మతమైన, కులమైన ఆచరించగలిగిన గొప్ప సంస్కృతి క్రైస్తవత్వంలో ఉందన్నారు. క్రైస్తవత్వం మతం కాదని, మంచిగా జీవించటానికి ఓ మార్గమని రజిని పేర్కొన్నారు. తొలుత ఆమె తండ్రి సన్నిధి చర్చిలో, అనంతరం యేసు క్రీస్తు దివ్య శాంతి నిలయం చర్చిలలో జరిగిన ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంల్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.





## సంక్షేమంపై విమర్శలా..!
# ధీటుగా కౌంటర్లు ఇవ్వండి..!!

- విపక్ష విమర్శలకు ఘాటుగా కౌంటర్లు
- సోషల్ మీడియా వేధికగా ప్రతి విమర్శలు
- గ్రామ కన్వీనర్లను రంగంలోకి దించాలని ఆదేశం
- మౌత్ పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత నివ్వాలని సూచన
- గ్రామ స్థాయి నుంచే యాక్షన్ ప్లాన్ రఢీ చేయాలని ఆదేశం
- ప్రతిపక్షాల విమర్శలకు నేరుగా రంగంలోకి దిగిన సిఎం
- అనుబంధ విభాగాలను సిద్ధం చేయాలని విజయసాయికి ఆదేశం

3 లో

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

## రాజేష్ నాయుడికి కృతజ్ఞతలు తెలిపిన కొప్పుల శామ్యూల్ పాల్



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యడ్లపాడు మండలం యువజన విభాగం అధ్యక్షుడిగా మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కొప్పుల శామ్యూల్ పాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శామ్యూల్ పాల్ ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మల్లెల రాజేష్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. రాజేష్ నాయుడు, శామ్యూల్ పాల్ ను అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పిల్లి దయాసాగర్, గుత్తి సింగయ్య, పల్లపు రవి, షేక్ బాజీ, బిందు సాంబశివరావు, వలేటి ఉదయ్ కిరణ్, పుల్లగూర వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మక్కెన



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణం లోని మెయిన్ బజారు నందు కామ్రేడ్ పువ్వాడ మల్లికార్జునరావు మారణాన్ని చింతిస్తూ వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వైస్సార్ సీపీ నాయకులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు .ఆయన వెంట పాల్గొన్న వైసీపీ నాయకులు.

## మనుస్మృతి ప్రతులను దగ్ధం చేసిన భారత్ బచావో



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మను స్మృతిని దగ్ధం చేసిన భారత బచావో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల లేసి తదుపరి మను స్మృతి ని దగ్ధం చే యడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారత బచావో జిల్లా అధ్యక్షులు వీ కోట నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25 నాడు దళితులను కులం పేరుతో పశువులు కంటే హీనంగా చూస్తున్నారని,భర్త చనిపోతే సతీ సహగమనం చేస్తున్నారని,ఈ మనుశాస్త్రం అధర్మశాస్త్రమని దీనిని దగ్ధం చేయాలని ఆయన ముంబాయిలో వేలాది మంది ప్రజల సమక్షంలో దగ్ధం చేశారని ఆయన స్ఫూర్తితో ఈరోజు దేశవ్యాప్తంగా భారత బచావో పిలుపుమేరకు అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు.భారత బచావో జిల్లా కార్యదర్శి షేక్ సర్దార్ మాట్లాడుతూ మనుషుల్ని పశువులు కంటే హీనంగా చూసే మను శాస్త్రాన్ని వదిలించుకోవాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే. శ్రీనివాస్,రాష్ట్ర కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి,సిపిఐ నాయకులు కృష్ణానాయక్,సిపిఐ మహిళా నాయకురాలు పి. సుజాత,ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంఎస్పి నాయకులు ఆగస్టును,దళిత సేన నాయకులు డి అబ్రహం,ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు కుమార్,బీసీ నాయకులు దాదినబోయిన ఏడుకొండలు,భారత బచావో గౌరవ సలహాదారులు షేక్ గఫూర్,ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు పౌలు,గోపీనాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారి వాజ్పేయి జయంతి వేడుకలు





వినుకొండ, మేజర్‌న్యూస్:భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్పేయి జయంతి కార్యక్రమం జరిగింది . పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు వాజ్ పేయి జయంతిని ప్రభుత్వం గుడ్ గవర్నెన్స్ డే గా జరుపుతుందని, ఒక్క ఓటు తేడాతో ప్రధానమంత్రి పదవికి రాజీ నామ చేయవలసి వచ్చినప్పటికీ ఎక్కడ అడ్డదారులు తొక్క లేదని, అన్నీ రాజకీయ పార్టీల నాయకులూ ఆదర్శమైన రాజకీయ నాయకుడిగా కీర్తిస్తున్నారని ఆయన వాజ్ పేయి జీవిత విశేషాలు వివరించారు. కార్యక్రమంలో పేదలకు పులిహోర పంపిణీ చేశారు . జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ , జిల్లా కార్యదర్శి శ్రీమతి గొడవర్తి సుజాత, జిల్లా ఉపాధ్యక్షులు ఎండ్లూరి వీరయ్య, సీనియర్ నాయకులు అచ్యుత వెంకట మూర్తేయ్య, మాజీ ఎంపీటీసీ మెంబర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిపాటి చంద్రశేఖర్, నియోజకవర్గం కో కన్వీనర్ ఎం.వి అప్పారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కోట వెంకట సుధాకర్ ,దేసు లక్ష్మీనారాయణ పట్టణ కోశాధికారి దేవతి చిన్న నరసింహారావు పట్టణ ఉపాధ్యక్షులు గర్రె రామచంద్రరావు, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పాలడుగు రాజు , యువమోర్చా నాయకుడు జాన్ బాబు, శావల్యా పురం మండల అధ్యక్షులు పూరేటి పేరయ్య పట్టణ కార్యవర్గ సభ్యులు కంచర్ల వీరభద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

**చిలకలూరిపేటలో....**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోరే కమిటీ సభ్యులు డి.పుల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం మాజీ ప్రధాని వాజ్ పాయి 100వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ బారతదేశాభివృద్ధికి వాజ్ పాయ్ చేసిన సేవలు వివరించారు. ప్రధాన నరేంద్ర మోడీ మూడో విడత ప్రదానిగా ప్రమాణం చేయబోతున్నారని జోస్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దండా వెంకట శ్రీనివాస్ కుమార్, ఓబిసి మోర్చ్ అధ్యక్షులు నందిగామ రాజు, టౌన్ ఉపా ధ్యక్షులు అచ్చుకట్ల డేవిడ్, షేక్ సమీర్, ఆశ్రమ నిర్వహకురాలు అమీన తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ అశ్వకుల్ల ఖాన్,రాంప్రసాద్ బిస్మిల్లుల సంస్మరణ సభ



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: సిపిఎం ఆఫీసు నం దు కామ్రేడ్ అశ్వకుల్ల ఖాన్ రాంప్రసాద్ బిస్మిల్లుల 96 వ సంస్మరణ సభ దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం పిడిఎం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎం సీనియర్ నాయకులు వై వెంకటే శ్వరరావు మాట్లాడుతూ పిడిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారత విప్లవకారులైనటువంటి కామ్రేడ్ అశ్వకుల్ల ఖాన్ రాంప్రసాద్ బిస్మిల్లా సంస్మరణ సభలో ఈనెల 18 నుండి 25 వరకు వారోత్సవాల్లో భాగంగా ముగింపు సభను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆనాడు బ్రిటిష్ సామ్రా జ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి మన దేశ ప్రజల బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడి, ఉరికంబాన్ని ముద్దాడిన ముద్దుబిడ్డలు కామ్రేడ్ అశ్వకుల్ల ఖాన్ రాంప్రసాద్ బిస్మిల్లాలు వీరికి ఘనమైన నివాళులర్పిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు,పిడిఎం జిల్లా అధ్యక్షులు ఎస్.కె మస్తాన్వలి, భారత సిపిఐ పట్టణ కార్యదర్శి జె కృష్ణ నాయక్,బచావో జిల్లా అధ్యక్షులు కోట నాయక్ సర్దార్,సిపిఐ సీనియర్ నాయకులు షేక్ గఫూర్ ,ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు కే కుమార్,బిసి సంఘం సీనియర్ నాయకులు దాదిని బోయిన ఏడుకొండలు,ఎమ్మార్పీఎస్ పట్టణ కార్యదర్శి సిరి,సిపిఐ సభ్యురాలు సుజాత పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి మండల యూత్ ప్రెసిడెంట్ గా కొమ్మారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి





రెంటచింతల, మేజర్‌న్యూస్: పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని వైఎస్ ఆర్సిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ,నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వైసీపీ రెంటచింతల మండల యూత్ అధ్యక్షునిగా నియమితులైన కొమ్మారెడ్డి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని, వెంకట్రామిరెడ్డిని మాచర్లలో వారి నివాసాల్లో కలుసుకుని క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు వీలుగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచే యాలని పిలుపునిచ్చారు. పార్టీ సంక్షే మ పథకాలను ప్రజలకు ఎప్పటి కప్పుడు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా యువత దోహద పడాలని ఎమ్మెల్యే సూచించారు. సతీష్ రెడ్డి వెంట ఎమ్మెల్యేను కలిసిన వారిలో వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఉమా, మర్రెడ్డి తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు అందించడమే లక్ష్యం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణంలో ఆర్య వైశ్య సామాజిక వర్గానికి చెందిన వారికి ఏ రాజకీయ పార్టీలో పదవి వచ్చిన వారిని ఘనంగా సత్కరించడం తోపాటు, సేవా కార్యక్రమాలు మాత్రం అన్ని వర్గాల ప్రజలకు అందించటమే సేవా సమితి ప్రధాన లక్ష్యం... అని సత్తెనపల్లి ఆర్య వైశ్య సేవా సమితి గౌరవ అధ్యక్షులు జమిలి రాధా కృష్ణమూర్తి అన్నారు. పల్నాడు జిల్లా, సత్తెనపల్లి కి చెందిన వెలుగూరి శరత్ బాబు కు వై.సి.పి లో రాష్ట్ర స్థాయి పదవి రావటం అభినందనీయం...ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాలకు మంచి గుర్తింపు వచ్చిందని సేవా సమితి కోశాధికారి మద్ది వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కళ్యాణ మండపంలో ఇటీవల వై. సి.పి రాష్ట్ర వాణిజ్య విభాగం సంయుక్త కార్యదర్శి గా నియమించబడిన శుభ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు వెలుగూరి శరత్ బాబు కు సేవా సమితి తరుపున ఘనంగా సన్మానం జరిగింది. పలువురు వక్తలు వెలుగూరి చేస్తున్న పార్టీ సేవలు, సేవా కార్యక్రమాలకు తగినగుర్తింపు వచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చలివేంద్ర సంఘం అధ్యక్షులు సింగరి మధుసూదనరావు, 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ, నాయకులు కొత్తూరి విశ్వేశ్వరరావు, ఏలూరి పద్మాకరమురళి కృష్ణ, దేవరశెట్టి రవికుమార్, వెలుగురి సుబ్బరాయిడు, చలువాది హరికుమార్, కూరపాటి విజయ శంకర్, ఎస్ వి .రామారావు, కాపుగంటి రమణ, బచ్చు రామ సుబ్బారావు ,వై. సి.పి పట్టణ అధ్యక్షులు సహారా మౌలాలి, సత్తెనపల్లి కాలబైరవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణ ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులు

### సంతాపం తెలిపిన డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రముఖ విద్యావేత్త, SVPNC & KR విద్యా సంస్థల అధ్యక్షులు పాలడుగు వెంకట మురళీ కృష్ణ ప్రసాద్ అకాల మరణం పై నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంతాపం తెలిపారు. మెరుగైన విద్య విద్యార్థులకు అందించడం కోసం పాలడుగు వెంకట మురళీ కృష్ణ ప్రసాద్ చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ మేరకు మురళీ కృష్ణ ప్రసాద్ భౌతికకాయాన్ని డా??చదలవాడ అరవింద బాబు నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఆత్మస్థైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డా??చదలవాడ వెంట టీడీపీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్,యలమంద గ్రామం మాజీ సర్పంచ్ కడియాల తాండవ కృష్ణ,డాక్టర్ కడియాల లలిత్,మైనిడి శ్రీనివాసరావు,మన్నన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## మహిళలకు చీరల పంపిణీ



**చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని దండమూడి గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీలోని చర్చి వద్ద క్రిస్మస్ సందర్భంగా జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సోమవారం చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా గ్రామ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు జాన్ సైదాకు అభినందనలు తెలిపారు.

## ప్రసన్న కృష్ణ మృతికి డాక్టర్ చదలవాడ సంతాపం



**నరసరావుపేట, మేజర్ న్యూస్**

నరసరావుపేటలో ప్రముఖ న్యాయవాది ఆరోగ్య చౌదరి కుమారుడు ప్రసన్న కృష్ణ ఆకస్మిక మరణం పై నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అందరికీ తలలో నాలుకలా మెలిగే ఆరోగ్య చౌదరి కలిగిన కష్టం తీర్చలేనిది అన్నారు. కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ప్రసన్న కృష్ణ భౌతికంగా మనకు దూరమైనా ఆత్మీయత మనతోనే ఉంటుందన్నారు. వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యం కలిగించాలని డా??చదలవాడ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండరుపల్లి విశేశ్వర్ రావు,రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మన్నన్ షరీఫ్,చికిలి మస్తాన్ వాలి,టీవీ9 ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంపై విమర్శలా..! ధీటుగా కౌంటర్లు ఇవ్వండి..!!

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

రాజకీయం మారుతోంది. వ్యూహ, ప్రతివ్యూహాలు.. కౌంటర్ ప్రతి కౌంటర్లతో నాయకులు రాజకీయాన్ని హీట్ పుట్టిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొలది రాజకీయ పార్టీలలో స్పీడు పెరుగుతోంది. ఈ విషయంలో అధికార, విపక్ష పార్టీలు దూకుడు మీద ఉన్నాయి. అధికారమే ఆలంబన సాగుతోన్న ఈ కురుక్షేత్ర సంగ్రామంలో ఎవరు అడ్వాన్సుగా ఉంటే వారిదే విజయం అన్న భావనతో ప్రధాన పార్టీలు ఉన్నాయి. ఈ క్రమంలో సంక్షేమ పథకాలను విమర్శిస్తున్న విమక్షాలకు ధీటుగా బదులివ్వఆలని సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మౌఖిక ఆదేశాలు ఇవ్వడంతో పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, అనుబంద సంఘాలు, విభాగాలు రంగంలోకి దిగాయి. రాష్ట్రంలో ఇప్పటికే అన్నఈ పార్టీలలో ఎన్నికల మూడ్ వచ్చిన నేపధ్యంలో అధికార పార్టఈ అప్రమత్తమైంది. విమపక్షాలు చేస్తున్న విమర్శలును తిప్పికొట్టక పోతే ప్రజలు అవే నిజమని భావిస్తారన్న సంకేతం వస్తున్న తరుణంలో వాటికి ధీటుగా బదులు ఇవ్వాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయి నుంచే ప్రతిపక్షాల విమర్శలకు ప్రతి విమర్శలు చేయాలని నిర్ణయిం చారు. ఈ మేరకు గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లను రంగంలోకి దించడంతో పాటుగా, పార్టీ అనుబంద సంఘాలను, విభాగాలలో పనిచేస్తున్న పార్టీ నేతలను రంగంలోకి దించిప్రతి పక్షాల విమర్శలకు ప్రతి విమర్శలు చేయాలని ఆదేశించినట్లు తెలుసోంది.

**మౌత్ పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత నివ్వాలి:**

ప్రతి పక్షల విమర్శలకు ప్రతి విమర్శలతోపాటుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ మౌత్ పబ్లిసిటీ చేయాలని ఆదేశించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ప్రతి ఇంటికీ అందుతున్న ప్రభుత్వ పథకాలు వారి మదిలో నిలిచే విధంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలుసోంది. ఇదిలావుండగా, ప్రభుత్వంపై విపక్షాలు అనవసరంగా విమర్శలు చేస్తున్నాయని వారి విమర్శలలోని లోపాలను ప్రజలకు వివరించిప్రతిపోఆలను మైనస్ చేయాలని ఈ మేరకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించు కోవాలని వైసిపి అధిష్టానం సూచిస్తుంది.

**క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు భరోసా కల్పించాలి:**

విమక్షాలు చేస్తున్న విమర్శలపై ఎదురు దాడి చేయడంతో క్షేతస్థాయిలో ఉన్న కార్యకర్తలకు నైతిక బలం ఇచ్చినట్లుగా ఉంటుందని ఈ మేరకు వ్యవస్థను తయారు చేయాలని పార్టీ అనుబంద విభాగాల అధిపతి విజయశాయి రెడ్డిని ఆదేశించి నట్లు సమాచారం అందుతోంది. ఈమేరకు అన్నీ విభాగాలతో త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలుసోంది.

**అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ప్రభుత్వం:**

ఒక వైపు సంక్షేమ పథకాలకు సంబందించిన విమర్శలను ధీటుగా ఎదుర్కొంటూనే మరో వైపు పెండింగ్ బిల్లు విషయంలో కొందరిని ప్రేరేపిస్తూ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. పెండింగు బిల్లులు, పనుల విషయంలో ప్రతిపక్షాల విమర్శలకు వివరణ ఇవ్వాలని కూడా అధికారులను ఆదేశించినట్లుగా సమాచారం అందుతోంది. అదే విధంగా సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను కూడా అప్రమత్తం చేయడంతో ప్రతిపక్షాలను కార్నర్ చేసి కౌంటర్లు ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది.

**పల్నాడులో మొదలైన ఆధిపత్య వ్యూహాలు, ప్రతివ్యూహాలు:**

పల్నాడులో ఇప్పటికే ఆధిపత్య రాజకీయాలు మొదలయ్యాయి. ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన, బీజేపి పార్టీల మధ్య జరుగతున్న మాటల యుద్ధంలో టిడిపి,వైసిపిలు నువ్వా..నేనా..అన్న రీతిలో విమర్శలు చేసుకుంటున్నాయి. స్థానిక సమస్యలే ప్రధాన ఎజెండాగా చేసుకుని విమర్శలు చేస్దున్న టిడిపికి వైసిపి ధీటుగా కౌంటర్లు సిద్ధం చేస్తుంది. ఈనేపధ్యంలో వ్యూహప్రతివ్యూహలతో కౌంటర్లు ఇచ్చుకుంటున్నారు.

## అసమానతలు లేని సమాజం ఏర్పాటుకు

# ఏసు ఆశీస్సులు కావాలి

### క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో ఆకాంక్షించిన డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రజలకు సంతోషకరమైన జీవనం కల్పించాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకాంక్షించారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణం స్టేషన్ రోడ్డులోని టౌన్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి పాలనలో ప్రజలు పడుతున్న అవస్థలకు క్రిస్మస్ ఫుల్ స్టాప్ పెట్టాలని కోరుకున్నారు. వచ్చే సంవత్సరం క్రిస్మస్ వేడుకలు నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా సంతోషకరంగా చేసుకోవాలని ఆకాంక్షించారు. ఏసు చూపిన సేవ,దయా మార్గంలో అందరూ నడవడం ద్వారా అసమానతలు లేని సమాజం మన సొంతం అవుతుందని డాక్టర్ చదలవాడ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ శ్రేణుల్లో అసంతృప్తిపై అంతర్మధనం..!!

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థను తీసుకువచ్చి సర్పంచులు, ఎంపిటీసీలు, జెడ్పిటీసీల ఆధిపత్యం లేకుండా చేశారు. పారదర్శకత పేరుతో వారి ప్రమేయం లేకుండా సంక్షేమ పతకాలు అర్హులు అయితే చాలు అందరికి వస్తున్నాయి. దీంతో గ్రామల్లో వీరి ప్రమేయం లేకుండా పోయింది. పదవులకు కూడా విలువ ఇవ్వడంలేదు. స్థానిక ఎన్నికల్లో ప్రాంతాలను బట్టి కోట్లు వెచ్చించి పదవులు పొందితే అవి కేవలం అలంకారానిక మాత్రమే వినియోగమవుతున్నాయన్న అసంతృప్తి ఉంది. ఈనేపధ్యంలో వైసిపి పాలన నాలుగున్నర ఏళ్ళు పూర్తి చేసుకుంది. ఇదిలావుండగా,ఎమ్మెల్యేలు కూడా అనేక పొరపాట్లు చేశారన్న భావనలో కూడా పార్టీ కేడర్లో ఉంది. ముఖ్యమంత్రి ఎన్ని సర్వేలు చేసినా ఎక్కడ లోపం ఉందో తెలుసుకోలేకుండా ఉన్నారా ప్రశ్న ఉదయిస్తోంది.

**కష్టపడ్డ కేడర్‌కు ఆదాయం మార్గం ఏది..?**

పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన కేడర్‌కు ఆదాయ మార్గం లేకుండా పోవడంలో ఏమి చేయాలనన్న ఒక నిర్ణయానికి వచ్చిన పార్టీ అధిష్టానం వారికి ఆదాయ మార్గం చూపించడంలో దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఎమ్మెల్యేలకు దిశా నిర్ధేశం చేసినట్లు సమాచారం అందులోంది. ఇప్పటి కొందరు బెల్టు షాపులు నిర్వహిస్తే ఇప్పటి నుంచి మరో బ్యాచికి ఆ బాద్యతలు అప్పజెప్పాలన్న నిర్ణయంలో ఉన్నట్లు తెలుస్తోంది. పట్టణ ప్రాంతాలలో బడా నేతలకు బాగస్వామ్యం ఉంటే గ్రామల స్థాయిలో మరోక బ్యాచ్‌కు అవకాశం కల్పించాలని చూస్తున్నారు. అదే విధంగా ఎవరు అసంతృప్తి గా ఉన్నారో వారిని గుర్తించి అసంతృప్తికి కారణాలు తెలుసుకుని వారిని పార్టీకి పనిచేసే విధంగా చూడాలి. అవసరమఅయితే ఎమ్మెల్యేలు స్వంతంగా ఆర్ధిక సహాయం చేయాలని కూడా సూచించినట్లు తెలుస్తోంది. నేపధ్యంలో ప్రధాన పార్టీలైన టిడిపి,వైసిపి,జనసేన పార్టీలు చావో రేవో అన్న విధంగా వ్యూహాలు పన్నుతాయి. ఈనేపధ్యంలో పాలక వైసిపి చేస్తున్న చర్యలు అధికంగా గృహ సారధులపైనే ఎక్కుభారం ఉంటోందన్న భావన వ్యక్తమవుతోంది.

**గృహ సారథులకు గౌరవ వేతనం ఇవ్వనున్నారా..?**

రానున్న సార్వత్రిక ఎన్నికలు పార్టీల భవిత్యవ్యాన్ని నిర్ధేశించనున్న వారికి గౌరవ వేతం ఇవ్వఆలన్న భావనలో ఉన్నట్లు తెలుస్తోందిటిప్పటి వరకు పాత కేడర్‌లో ఉన్న అసంతృప్తిని పోగొట్టే చర్యలు తీసుకున్న వైసిపి వారి సేవలను ఆపి వేసి వారి సేవలను ఇంకోక పనికి వినియోగించుకుని ఎన్నికల్లో మాత్రం కొత్త నియమించిన గృహసాధులసేవలను వినియోగించే అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు. అదే విధంగా బూత్ కన్వీనర్లు కీలక భూమిక పోషించే విధంగా చూసుకోవాలని ఎమ్మెల్యేలకు దిశా నిర్ధేశం చేసినట్లు చెపుతున్నారు. అవసరమైతే ఒక్కొక్క భూతుకు అధనంగా మరో నలుగురి నియమించుకోవాలని కూడా సూచిస్తున్నారు.

**ప్రత్యర్థులపై త్రిపుల్ 'కే'ఉపయోగిస్తారా..?**

విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న వైసిపి ముందుగా పార్టీలోని అసంతృప్తులను బజ్జగించడం, తరువాత ఎన్నికల్లో ఏ వ్యూహం అమలు చేయాలో ముందుగా నిర్నయించుకున్న వైసిపి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ఇదిలావుండగా ప్రత్యర్ధులపై త్రిపుల్ కే ఉపయోగించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళుతుందని ప్రతి పక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇందులో భాగంగా త్రిపుల్ 'కే'(కేసులు, కొనటం,కోటింగ్)ఉపయోగించే అవకాశాలు మెండుగా ఉన్నఆయన్న సమాచారం కూడా అందులోంది. ప్రత్యర్థులలో దూకుడుగా వెళ్ళే వారిపై కేసులు పెట్టడం, మొత్తగా ఉంటే కొనుగోలు చేయాలని,లేని పక్షంలో వినని నేతలకు కోటింగులు ఇచ్చే విధంగా చేయాలని అధికారపక్షం వ్యూహం సిద్ధం చేసుకుని ప్రతిపక్షాలపై అక్రమం కేసులు బనాయిస్తుందని ఇటు జనసేన అటు టిడిపి ఆరోపిస్తుంది. అయితే ఇలాంటి చర్యలు గత ప్రభుత్వాలు చేశాయని అధికార పక్షం కౌంటర్లు ఇస్తోంది. ఏది ఏమైనా వైసిపిలో మాత్రం అంతర్మధనం మొదలైందని చెప్పవచ్చు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన బొర్రా



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తనపల్లి మండలం, భృగబండ గ్రామంలో జనసేన మండల కార్యదర్శి గొల్లపల్లి ఏసుబాబు పుట్టినరోజు, క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏసుబాబు గృహానికి జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు స్వయంగా వెళ్లి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, మండల పార్టీ అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, చిలక సత్యం, చిలక పూర్ణ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పార్ధనా కార్యక్రమాలలో బొల్లా



వినుకొండ, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగ సందర్భంగా వినుకొండ లోని పలు ప్రార్ధనా మందిరాల్లో నిర్వహించిన ప్రత్యేక పార్ధనా కార్యక్రమాలలో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఆ ఏసుక్రీస్తు ప్రభు జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. ఆ శాంతిదూత జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని సుఖసంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. అలాగే ఆ ప్రభువు యొక్క చల్లని దీవెనలు, ఘనమైన ప్రేమ, కృప మనందరీ కుటుంబాలతో పాటు మన ప్రాంతం పై మెండుగా ఉండాలని కోరుకున్నారు. అలాగే మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు కూడా దయామయుడైన ఏసుక్రీస్తు వారి ఆజ్ఞలు పాటిస్తున్న మంచి మనసు, దయ గలిన వారని తెలిపారు. వారితరపున కూడా మీకు ఈ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు లను తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విటంరాజుపల్లి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జీవి



వినుకొండ, మేజర్‌న్యూస్: మండలం లోని విఠంరాజుపల్లి గ్రామంలో పరిశుద్ధ యెహను లూథరన్ దేవాలయంలో క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జివి ఆంజనేయులు మాట్లాడుతూ ఏసుప్రభు చెప్పిన మాటలోనే ప్రతి ఒక్కరూ పైనించాలని శాంతి సమాధానం కరుణా ఆయన చూపిన మార్గాలని , ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. తాను క్రిస్టియన్ మిషనరీ పాఠశాలలైన వినుకొండ లయోలా స్కూల్ లనే నా విద్యాభ్యాసం సాగిందని ,నేను క్రైస్తవ స్కూలులో చదవడం వలన సేవా కార్యక్రమాలు చేసే అవకాశం అక్కడ మా గురువులు నేర్పించిన విధి విధానాలే నేను ముందుకు సాగేందుకు మార్గదర్శకాలు అయ్యాయని ఆయన అన్నారు .నా కుటుంబ సభ్యులందరూ సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటారని, ఎవరికి ఏ అవసరం వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చునన్నారు. ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన తమ అండదండలు ఆ దేవదేవుని ఆశీర్వచనాలు తమ కుటుంబ సభ్యులకు ఉండే విధంగా ప్రతి ఒక్కరు ప్రార్థన చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట,నాయకులు దైవజనులు కృపా సాగర్, సంఘస్తులు పాల్గొన్నారు.

# లోకపావనం.. బాల యేసు జననం







రెంటచింతల,మేజర్‌న్యూస్: మానవాళి మధ్య శాంతి,కరుణ,సహోదర ప్రేమ నెలకొల్పేందుకే లోక రక్షకుడుగా ఏసుక్రీస్తు భువిపై అవతరించాడని విచారణ గురువులు ఇన్నారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం రాత్రి రెంటచింతలలోని కానుక మాత దేవాలయ ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ప్రత్యేక పూజా పీఠంపై విచారణ గురువులు సలిబిండ్ల సందీప్ రెడ్డి, విచారణ కర్త ఏరువ లూర్ధుమరెడ్డి తదితరులు సమిష్ఠి దివ్య పూజా బలి సమర్పించారు.ప్రత్యేక పూజా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రీస్తు ప్రవచించిన క్షమ, కరుణ, ప్రేమలతో కూడిన సంపూర్ణ మానవుడిగా మానవత్వాన్ని అలవర్చుకొని దైవజనులు జీవించాలని క్రిస్మస్ సందేశం అందించారు. స్థానిక లూథరన్ క్రీస్తు దేవాలయంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాస్టర్ కటికల ఏసుదానం భక్తులకు క్రిస్మస్ సందేశం ఇస్తూ సజ్జనులను దుర్మార్గులను సమదృష్టితో ప్రేమించగలిగే విశాలమైన మనసును మనలో ప్రతిష్ఠించాలని క్రీస్తు ప్రభువు సమస్త మానవాళికి ఇచ్చిన ఉపదేశాన్ని పాటించాలని శుభసందేశం వినిపించారు.ఏసుక్రీస్తు రాకను స్వాగతిస్తూ బాణసంచా కాల్చారు.అనంతరం కేక్ కోసి భక్తులకు పంచిపెట్టారు.మండలంలోని పలు ప్రాంతాల్లోని క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో మత బోధకులు ప్రత్యేక సందేశం వినిపించారు. క్రైస్తవులు ప్రార్థనలు చేస్తూ బాల యేసుని స్తుతించారు.వాటిలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ ట్రీ అలంకరణ, పశువుల తొట్టిలో క్రీస్తు జనన వృత్తాంత బొమ్మల కొలువు ఆకర్షణీయంగా ఉన్నాయి. క్రైస్తవులు తమ ఇళ్లను ప్రత్యేకంగా అలంకరించుకోవడంతో పాటు నక్షత్ర వెలుగుల మధ్య బాల యేసు రాకను ఆహ్వానిస్తూ ఇళ్లపై నక్షత్రాలు, ఇళ్లలో క్రిస్మస్ ట్రీ లు ఏర్పాటు చేశారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా క్రైస్తవ ప్రార్థనా మందిరాలు విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు.

# పలు మందిరాల్లో... "కన్నా" ప్రత్యేక ప్రార్థనలు





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణంలో "యేసుక్రీస్తు" పుట్టినరోజు సందర్భంగా పలు ప్రార్ధన మందిరాల్లో సోమవారం మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వడ్డవల్లిలో "సీయోను" దేవాలయం, 12వ వార్డులోని రాజుల కాలనీలోని "షారోను ప్రార్థన మందిరం" 8వ వార్డు లోని "సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ టౌన్" చర్చిల్లో "క్రిస్మస్ వేడుకల్లో" ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ, నియోజకవర్గ నాయకులు కటకం రామకృష్ణ, అంచుల నరసింహారావు, అంకాల ప్రభుదాసు, బండారు నాగరాజు, బండారు ఏలియా, కౌన్సిలర్ కంభం పాటి అబ్రహం, పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో మక్కెన మల్లికార్జునరావు



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణం లోని నరసరావుపేట రోడ్డులో గల"ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్టు చర్చ్" నందు "క్రిస్మస్ పండుగ"లి సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన వైస్సార్ సీపీ నాయకులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు.

## ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో ...



జీసస్ చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరు ప్రయాణించి ఆరోగ్యాన్ని విజయాన్ని సాధించాలని డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ నిర్వాహకులు డాక్టర్ పారా. వెంకట లక్ష్మయ్య, సూచించారు.వినుకొండ మార్కాపురం రోడ్డు లోని భ్రమరా టౌన్ షిప్ ఉన్న డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్స్ బ్రాంచ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించగా ,వేడుకలకు విద్యార్థులతో కలిసి పారా. వెంకట లక్ష్మయ్య, హాజరయ్యారు, అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి విద్యార్థుల మధ్య సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన లక్ష్మయ్య జీసస్ ప్రపంచానికి చూపించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణించి మంచి ఆరోగ్యాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలలోని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు.

## ట్రినిటి లూథరన్ చర్చిలో ...



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని బ్యాంక్ కాలనీ ట్రినిటీ లూథరన్ చర్చిలో సోమవారం క్రిస్మస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ నల్లపు మరియదాసు ప్రత్యేక క్రిస్మస్ సందేశం వినిపించారు. ప్రజల హృదయాలలో వెలుగు నింపడమే నిజమైన క్రిస్మస్ అన్నారు. పాపులను పవిత్రులుగా చేయటం కోసమే ఏసుప్రభువు ఈ లోకంలోకి మానవ రూపంలో వచ్చారన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచిపెట్టుకున్నారు. సండే స్కూల్ విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా వృద్ధాశ్రమాలలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ డెలిగేట్స్ మందే రమేష్, గోసు లాజరు, సంఘ పెద్దలు మాదాసు శారద, విక్టర్ భాస్కర్, కోటి రత్నం, బాబు, ఏలియా, జయపాల్, విక్టర్, మహిళ సంఘస్థులు, యువ సంఘస్థులు పాల్గొన్నారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు.

# పలు చర్చిల్లో క్రిస్మస్ ప్రార్థనల్లో రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: జీసస్ మానవజాతికి ప్రేమ మార్గాన్ని చూపడానికే అవతరించాడని, ఆయన జీవితమే ప్రపంచశాంతికి ఒక సందేశమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని భావనారుషి నగర్ లోని తండ్రి సన్నిధి, ఏసుక్రీస్తు దివ్య శాంతి నిలయాలలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం మల్లెల రాజేష్ నాయుడు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్‌కట్ చేసి అందరికీ ఏసుక్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున హాజరైన క్రైస్తవులు, విశ్వాసులనుద్దేశించి రాజేష్ నాయుడు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడమన్నారు. లోకరక్షకుడు క్రీస్తు ప్రభువు ప్రజలను పాపాల నుంచి రక్షించడానికి జన్మించాడ న్నారు. సత్యం, ధర్మం, శాంతి, సహనం అనే ఆయుధాలను ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించారు అని పేర్కొన్నారు. ధర్మం కోసం అడుగులు వేసే ఎవరైనా సత్యాన్ని నిర్భయంగా ప్రకటిస్తారనేది క్రీస్తు జీవితం ద్వారా మనకు తెలుస్తుందని, సత్యాన్ని మానవాళికి ప్రకటించడంతో శాంతి, సహనాలను ప్రభువు ఎప్పుడూ విడిచి పెట్టలేదని చెప్పారు. క్రీస్తు అందించిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి, ప్రపంచశాంతికి సర్వమానవాళి సౌభ్రాతృత్వానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ పర్వదినాన అందరి ఆశీస్సులు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను తన కుటుంబం నియోజకవర్గంలో చర్చిల నిర్మాణానికి అందించిన సహకారాన్ని గుర్తుచేసుకున్నారు. తండ్రి సన్నిధిపాస్టర్ షాలేమురాజు శాంతినిలయం పాస్టర్ నందమూరి క్రిస్టర్లు ఆశీస్సులు అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లెల రాజేష్ నాయుడు వెంట ప్రార్థనలలో పంగులూరి వెంగళ రాయుడు, బండారు జయకుమార్, మైలా రాజేష్, కంచర్ల సునీత, దాసరి మర్రు, పుల్లగూర భరత్, బొంతా రమణయ్య, పటాన్ తలహా ఖాన్, బేరింగ్ మౌలాలి, పోలిశెట్టి మస్తాన్ రావు, సాపా సైదా వలి, గుంజి వీరాంజనేయులు, దేవరకొండ నాగేశ్వరరావు, గాలి బుచ్చయ్య, గుంజి బాజి, తదితరులు ఉన్నారు.

## 13వ రోజు కొనసాగుతున్న అంగన్వాడీల నిరవదిక సమ్మె

### పొర్లుదండాలతో వినూత్న రీతిలో నిరసన తెలిపిన అంగన్వాడీలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక తాలూకా సెంటర్లో ఏర్పాటుచేసిన సమ్మె శిబిరంలో అంగన్వాడీలు పాల్గొన్నారు. అంగన్వాడీలంతా మా మొర ఆలకించు మహాప్రభు అంటూ పొర్లుదండాలు పెట్టి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లెటర్లు భవాని, పద్మ, కమల, జమీల సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వల్లూరి ఫౌండేషన్ బంగారు నంది అవార్డు అందుకున్న "ఆళ్ల రాజేశ్వరి"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, నందిగామ గ్రామానికి చెందిన ఆళ్ల రాజేశ్వరి ఉత్తమ మ్యూజిక్ ఆర్టిస్ట్‌గా పేరుపొందింది. ఆమెను ఉత్తమ మ్యూజిక్ ఆర్టిస్ట్‌గా గుర్తించి హైదరాబాద్ రవీంద్ర భారతిలో నేషనల్ బంగారు నంది అవార్డుని అందజేసి ఆమెను శాలువాలతో పూలదండలతో సత్కరించారు. ఈ అవార్డు పొందిన రాజేశ్వరిని బాలవికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పేరయ్య అభినందించారు.

## క్రిస్మస్ ఆత్మీయ విందులో మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని సంజీవ నగర్ లో 33 వ వార్డు కౌన్సిలర్ కొచ్చర్ల విజయలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొచ్చర్ల కిషోర్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడును కౌన్సిలర్ విజయలక్ష్మి, కిషోర్ కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయుడు తో పాటు పలువిరు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగరమాత ఆలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



విజయపురి సౌత్, మేజర్‌న్యూస్: మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత దేవాలయం లో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం దివ్యబలి పూజ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పశువులపాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విచారణ గురువులు జోసెఫ్ బాలసాగర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శణీయమన్నారు. ప్రభువైన యేసుక్రీస్తు మానవుడిగా మన మధ్య జన్మించిన రోజే క్రిస్మస్ పర్వదినమని అన్నారు. దేవుడు మానవుడు అవడం ఏంటి మనిషి ని దేవుడుగానే ఉండి రక్షించవచ్చు కదా అనే ప్రశ్న అందరికీ వస్తుందని, కానీ ఆ మనిషి ఎలాంటి ఇబ్బందులకు లోనవుతున్నాడో మనిషిగా ఉండి ఎలా జయించాడో మానవునికి చక్కని ఉదాహరణ గా చూపించిని వ్యక్తి క్రీస్తు అన్నారు. ఆ క్రీస్తు యొక్క పుట్టుకను జరుపుకుంటున్న మనమందరం కూడా దేవుడు కృపావరమును ఆయన జన్మము ద్వారా మన కుటుంబాలకు దయ చేయమని ఆయనను వేడుకుందామన్నారు. క్రీస్తు సందేశాలను సమస్త మానవాళి ఆచరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఫాస్టర్ జోసెఫ్ తంబి, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ నిర్మాత ఎల్ఎస్ఆర్ పుట్టినరోజు వేడుకలు



వినుకొండ మేజర్ న్యూస్: టిడిపి కార్యాలయంలో వినుకొండ నియోజకవర్గ నందమూరి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నూజెండ్ల మండల టిడిపి నాయకులు మరియు ఎస్ వి ఛారిటీ ఛైర్మన్ పోక వెంకట్రావు పాల్గొని కేక్ కట్ చేసి లగడపాటి శ్రీనివాసరావుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## సీతారామస్వామికి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజలు

చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్ హామీల మరుపు, అసూయల అజీర్తి తగ్గించాలని దేవుడిని కోరుకున్నట్లు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ మరిచి తాడేపల్లి ప్యాలెస్‌లో ముసుగుదన్నిన జగన్‌కు సాధ్యమైనంత త్వరగా గతం గుర్తు చేసి, ఇప్పటికైనా ప్రజలకు చేసిన అన్యాయాన్ని గుర్తించేలా చేయాలని వేడుకున్నామని ఆయన అన్నారు. చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాల్లో ప్రత్తిపాటి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. ఏకాదశి మహోత్సవాలకు హాజరైన ఆయనకు ముందుగా గ్రామస్థులు తెలుగుదేశం, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి శ్రీ కోదండ రామాలయాన్ని దర్శించుకొని తెదేపా, జనసేన నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత గ్రామస్థులు ఏర్పాటు చేసిన అన్న దాన సమారాధనలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి సీతారామ స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, జగన్ మానసిన ఆరోగ్యం చక్కబడాలని, స్వామివారి కృపతో రాష్ట్రం మొత్తం పాడి పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల తెదేపా అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అంబటి సోంబాబు మరియు కట్టుబడివారిపాలెం తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా విమోచన ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు

శావల్యాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని విమోచన ప్రార్థన మందిరం నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి వేడుకలో పాస్టర్ ఏజేలు దైవ సందేశాన్ని అందించగా సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ సందేశాన్ని అందిపుచ్చుకున్నారు ఆయన మాట్లాడుతూ శాంతి సమాధానం ఏసుక్రీస్తు చూపిన మార్గాలని వాటిని నెరవేర్చేందుకే లోక రక్షకుడైన ఏసుక్రీస్తు దివి నుండి భూలోకానికి దిగి వచ్చారని సూచించారు. వేడుకల్లో గంధం వెంకటేశ్వర్లు సంఘస్తులు పాల్గొన్నారు.



## నేడు సాయి మందిరంలో దత్త జయంతి వేడుకలు



విజయపురి సౌత్, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ సత్యసాయి ప్రేమ మంది రంలో దత్త జయంతి వేడుక లను నేడు ఘనంగా నిర్వహిం చనున్నట్లు ఆలయ ధర్మకర్త కె.శ్రీహరి ప్రసాద్ సోమవారం తెలిపారు. ఉదయం 5:15 నిమిషా లకు స్వామి వారికి కాగడ హారతి,6గం.లకు శ్రీ షిరిడి సాయిబాబా మంగల స్నానము, ఉదయం 10 గంటలకు స్వామి వారి పల్లకి ఊరేగింపు జరుగుతుం దన్నారు. 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భజన మండలి సభ్యులచే సాయి ఏకాహం నిర్వహించను న్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొ న్నారు.భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు.

## బాధితులకు అండగా....కొంజేటి



నూజెండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పాత నాగిరెడ్డిపల్లి గ్రామంకు చెందిన దానబోయిన వెంకట్రావు, దానబోయిన శ్రీరామమూర్తి ల రెండు నివాస గృహాలు అగ్ని ప్రమాదం కు గురై పూర్తిగా దగ్గం కాగా, విషయం తెలుసుకున్న నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను ఘటనా స్థలాన్ని పరిశీలించి, భాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా నాగ శీను మాట్లాడుతూ ఈ సంఘటన జరగటం దురదృష్టకరమని, అన్నారు. పూర్తి గా ఇళ్లు కాలిపోయి కట్టుబట్టలతో మిగిలి నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం గా 20,000 రూపాయల ఆర్థిక సాయం ను బాధిత కుటుంబాలకు కొంజేటి నాగ శ్రీను చేతుల మీదుగా అందజేశారు. అలాగే ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణ రావు, నియోజకవర్గం అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, శావల్యాపురం మండల అధ్యక్షులు అడపాల అనిల్ కుమార్, నూజెండ్ల మండలం ఉపాధ్యక్షుడు రజబాబు , వినుకొండ మండల ఉపాధ్యక్షులు గండికోట మణికంత , ప్రోగ్రాం కమిటీ మెంబర్ యాదాల వెంకటేష్ , టౌన్ అధ్యక్షుడు యూసఫ్ పటాన్ , తుమ్మ అనిల్ కుమార్ ,శశి చిరంజీవి, తిరుమల, బాజీ రమేష్ ,శివ ,అనిల్ ,గోపి మరియు పట్టణ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్ఎస్ఆర్ పుట్టినరోజు వేడుకలు



వినుకొండ, మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు వారి నివాసం వద్ద ఘనంగా జరిగాయి.అత్యవసర పనులు నిమిత్తం హైదరాబాద్ వెళ్ళిన శ్రీనివాస్ అభిమానులు ఆధ్వర్యంలో ఎల్ ఎస్ ఆర్ అన్న ఇంటి దగ్గర కేక్ కటింగ్ జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా డి ఎల్ డి ఎ చైర్మన్ లగడపాటి వెంకట్రావు , గంగినేని వ్యవస్థాపక అధ్యక్షుడు గంగనేని రాఘవరావు , గుత్త గోవిందయ్య , యూనిట్ ఇన్చార్జ్ మరిడి సురేష్ , మాజీ డిసి చైర్మన్ సోమేపల్లి బ్రహ్మయ్య , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆస్ట్రేలియా తెలుగుదేశం పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ లగడపాటి సుబ్బారావు , లగడపాటి అంజి , తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు కొండలు , టౌన్ టీ ఎన్ టి ఐ సి అధ్యక్షుడు అక్బర్ బాషా , యువ నాయకులు లగడపాటి రవి , క మ్మంపాడు శ్రీధర్ ,తెలుగు యువత నాయకులు ఇమ్రాన్, జిల్లా టీ ఎన్ ఎస్ ఎఫ్ అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్, నాగేంద్ర, యసబ్, నాగయ్య ,నవీన్, తరుణ్ ,జయంత్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితులకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చేయుత



నూజెండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పాత నాగిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం నాడు గ్యాస్ సిలిండర్ పేలి రెండు రేకులతో ఉన్న గృహాలు బాధి తులు దార బోయిన శ్రీరామమూర్తి వెంకటరావుల గృహాలు పూర్తిగా దగ్ధమైనాయి.ఈ సమాచారాన్ని గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న శివశక్తి లీలాంజన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు స్పందించి బాధితులకు నాగి రెడ్డిపల్లి గ్రామమునకు వెళ్లి బాధితులను పరామ ర్శించే వారికి సోమవారం నాడు ఆర్థిక సాయం, వంట సామాగ్రి, బట్టలు , బియ్యం అందించడం జరిగింది.ఈ సందర్భంగా జీ.వి ఆంజనేయులు మాట్లాడుతూ వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి త్వరగా పూర్తిచేసి ఇవ్వాలని ఉన్నారు లేనిపక్షంలో బాధ్యతలు తరపున న్యాయపోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బిజినేపల్లి బాబురావు, బనగానపల్లి నాగూర్ వలి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీసాలు మురళీకృష్ణ యాదవ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంకాయలపాటి పేరయ్య , గంగినేని చంద్రశేఖరు రొడ్డ వీరాంజనేయ రెడ్డి,పలేపోగు బల గురవయ్య, సోమయ్యపల్లి బ్రహ్మయ్య, రావుల మల్లేశ్వరరావు. బత్తుల గోవింద రాజులు,లెల్ల వెంకయ్య,లెల్ల రామ య్య,వంకాయల పాటి బల కోటయ్య,లెల్ల శేష య్య,నాదెండ్ల కోటేశ్వరరావు గ్రామ తెలుగుదేశం పార్టీ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## దిగుబడులు ఆశాజనకంగానే ఉన్నాయి



ఈపూరు, మేజర్‌న్యూస్:అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పటికీ దిగుబడులు ఆశాజనకంగానే ఉన్నాయని పల్నాడు జిల్లా ఎ డి ఎన్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వనికుంట గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు పంట కోత ప్రయోగం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏ డి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ దిగుబడి అంచనా కొరకు పంట కోత ప్రయోగాలు లో దిగుబడులు ఆశాజనకంగా వస్తున్నాయి అని ఈరోజు గ్రామం లో బమ్మినీడి శాంతయ్య అనే రైతు యొక్క పొలంలో నిర్వహించిన పంట కోత ప్రయోగంలో అనూహ్యమైన రీతిలో దిగుబడులు రావచ్చునని ఆయన తెలిపారు.ఎకరాకు 38 బస్తాల దిగుబడి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్టాటిస్టికల్ ఆఫీసర్ కే. నాగ శ్రీనివాసరావు గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు కొంద్రముట్ల ఆనంద్ బాబు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేసిన యరపతినేని నిఖిల్



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే యం పతినేని శ్రీనివాసరావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును,యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ కట్ చేశారు.యరపతినేని దంపతులకు పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ వి ఛారిటీ ఆధ్వర్యం లో ఉచిత మెగా మెడికల్ క్యాంప్



బొల్లాపల్లి, మేజర్‌న్యూస్:మండలం లోని వడ్డె ంగుంట గ్రామం నందు SV చారిటీ ఆధ్వర్యంలో, కీ.శే "కొల్లి పిచ్చయ్య జ్ఞాపకార్దం కాటూరి మెడికల్ కాలేజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 30వ తారీకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గం టల వరకు వడ్డెం గుంట గ్రామము నందు ఉచిత మెగా మెడికల్ క్యాంప్, కంటి చూపు వైద్య పరీక్షా శిబిరం జరుగును. ఈ వైద్య పరీక్ష నందు మేము అందించి వైద్య సేవ లు షుగరు ,బిపి ,ఈసీజీ అనగా గుండె పరీక్ష ,చెవి,ముక్కు, గొంతు సంబంధించిన పరీక్షలు చేసి ఉచి తంగా మందులు కూడా ఇవ్వబ డును.అలానే కంటి పరీక్షలు చేసి కంటి శుక్లముల ఆపరేషన్లు మరి యు పొర ఆపరేషన్లు ఫ్రీగా చేయబ డును. అవసరమైన వారికి అతి తక్కువ ధరకు కళ్ళజోళ్ళు ఇవ్వబ డును. అదే విదంగా ఉచిత భోజన సదుపాయం కలదు. ఈ వైద్య శిబిరాన్ని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సద్వినియేగం చేసుకోవాలిం చిందిగా ఛారిటీ సభ్యులు కోరారు.

# అంగనవాడి అగ్రహానికి వైసీపీ గురికాక తప్పదు



వినుకొండ, మేజర్‌న్యూస్: సురేష్ మహల్ రోడ్డులో అంగన్వాడీ లు నిర్వహిస్తున్న సమ్మె 14వ రోజుకు చేరింద. సోమవారం క్రిస్మస్ సందర్భంగా అయినా సీఎం ఏమైనా ప్రకటిస్తారేమో అని ఎదురుచూసిన అంగన్వాడీలు నిరాశకు గురయ్యారు. తన వాళ్లకు తప్ప అంగనవాడి కార్యకర్తలకు మాత్రమే మొండి చేయి చూపిస్తున్నారు అని ఆగ్రహంతో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు కు ఇంకా ఆద్యం పోసినట్లు ప్రకటనలు ఇవ్వడం, మరింత సమ్మెను ఉధృతం చేసేలా ఉంది. రేపటినుండి సమ్మెను మరింత ఉధృతం చేసేలా నిర్ణయాలు జరుగుతాయి అని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అంగన్వాడీలకు న్యాయం చేయక పోతే రాష్ట్రంలోని ఒక లక్ష 6 వేల అంగన్వాడీలు ఆగ్రహానికి గురికాక తప్పదని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చే జీతానికి ఆకులు అలములు తప్ప ఇంకేం మిగిలాయని తెలియజేస్తూ రోడ్డుపై అర్థ చంద్రాకారంలో కూర్చొని ఆకులు తింటూ నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమానికి సిఐటియు నుండి హనుమంత రెడ్డి పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఏ ఎల్ ప్రసన్న కుమారి నాగజ్యోతి కృష్ణకుమారి సుజాత అంగలకుదురు ఆంజనేయు లు ప్రాజెక్ట్ అధ్యక్షుడ కార్యదర్శులు జి పద్మ బి శ్రీదేవి డి బీభలు సి నుండి పి ఉమాశంకరి, అంగనవాడీలు పాల్గొని నిరసన తెలిపా రు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

# ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ




ప్రస్తుత పోటీ పరీక్షలలో చాలా కీలక పాత్ర గల అంశాలలో ఐటి రంగం ప్రథమ స్థానంలో ఉంది. ఐటి రంగంలో చాలా మార్పులు వచ్చాయి. ఇండియాలో ఎగుమతులలో ఐటి 4వ స్థానంలో ఉంది.

- ఇండియా ఐటి ఎగుమతులు 150 బిలియన్ డాలర్లు.
- ప్రత్యక్షంగా 50 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. పరోక్షంగా దాదాపు 1.3 కోట్ల మందికి ఐటి రంగం లో ఉపాధి లభిస్తుందని అంచనా.
- ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం 90% పరిశ్రమలు హైదరాబాదులో కేంద్రీకృతం అయినాయి.

**2021 నాటికి ఐటీ పరిశ్రమ ....**

- స్టార్టప్ పరిశ్రమలు (అంకుర) 160
- ఐటి కంపెనీలు 488
- వార్షిక ఎగుమతులు 840 కోట్ల రూపాయలు
- మొత్తం ఉపాధి 47,000 మందికి
- ఐటి ఇంక్యుబేషన్ సెంటర్లు తిరుపతి, అనంతపురం, కాకినాడ, విశాఖపట్నంలో స్థాపించారు.
- ఐటీల్లో ప్రధానంగా 3 రంగాలు ఉన్నాయి. సాఫ్ట్‌వేర్, ఐటి ఆధార సేవలు, హార్డ్‌వేర్

**ఆంధ్రప్రదేశ్‌లో ఐటి ప్రత్యేక ఆర్థిక మండళ్ళు**

- మధురవాడ – విశాఖపట్నం
- సర్పవరం – కాకినాడ
- రేణిగుంట – తిరుపతి
- గన్నవరం – క్రిష్ణాజిల్లా
- తోట్లకొండ – విశాఖపట్నం
- అనంతపురం

**ఐటిలో మౌలిక వసతులు ఎలా ఉన్నాయి?**

ప్రపంచ అవసరాలకు తగిన విధంగా ఆంధ్రప్రదేశ లో ఐటి రంగములో వసతులు కల్పించడం జరిగింది. 20 ఎకరాల స్థలంలో విశాలమైన సిగ్నేచర్ టవర్స్ నిర్మిస్తున్నారు.

- ఐటి పరిశ్రమలో వివిధ దేశాల నుండి కంపెనీలను ఆకర్షించుటకు తిరుపతి మరియు అనంతపురంలో మౌలిక వసతుల అభివృద్ధి సాధించారు.
- కాన్సెప్ట్ సిటీస్‌గా విశాఖపట్నం మరియు తిరుపతిని అభివృద్ధి చేస్తున్నారు.
- 2021–24లో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మాన్‌ఫాక్చరింగ్ పాలసీ విడుదల.
- 2021–24లో ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ పాలసీ విడుదల చేసారు.
- 2023 మే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి మధురవాడ వద్ద వైజాగ్ టెక్‌పార్క్ లిమిటెడ్ పేరుతో శంఖుస్థాపన చేసారు.
- ఐటి సెజ్‌లు – ఐటి సెజ్‌ల ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ చాలా వేగంగా చర్యలు చేపట్టింది.
- రాష్ట్రంలో చిత్తూరు, అనంతపురం, విజయవాడ మరియు విశాఖపట్నంలో సెజ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టినారు.

**ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్టరింగ్ క్లస్టర్లు (ఇఎమ్‌సి) :**

- రాష్ట్ర ప్రభుత్వం మూడు ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ఏర్పాటు చేసింది.
- 2021 డిసెంబరు 23న కడప వద్ద కొప్పర్తిలో 500 ఎకరాలలో ఏర్పాటు చేసారు. ఇందులో 8000 కోట్ల పెట్టుబడులతో 25,000 మందికి ఉపాధి లభిస్తుంది.
- దీనితో పాటు రెండు ఎలక్ట్రానిక్ మాన్‌ఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ప్రయివేటు డెవలపర్లు అభివృద్ధి చేస్తున్నారు.
- వీటికి భారత ప్రభుత్వం నుండి కూడా తుది అనుమతి లభించింది.

**ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ :**

- ఐటి కార్యకలాపాలు ప్రారంభించటానికి ముందు ఐటి కంపెనీలకు ప్రభుత్వం రెడీ ఆఫీసు స్పేస్‌లను గుర్తించింది.
- ఐటి స్పేస్‌లు అనంతపురం, తిరుపతి, విశాఖపట్నం.

**2014 తరువాత భారత ప్రభుత్వంతో కలిసి చేపట్టిన చర్యలు :**

- భారత ప్రభుత్వం ఐ.బి.పి.ఎస్. పథకం క్రింద 2200 సీట్లను విడుదల చేసింది. దీనిద్వారా ఐటిఎస్ రంగం కింద అదనపు ఉపాధిని కల్పించుటకు సహాయ పడింది.
- ఐబిపిఎస్ కింద అదనంగా 5000 సీట్ల కోసం చర్చ జరిగింది. ఇందులో 2300 సీట్లను కేటాయించారు. మిగిలిన 2700 సీట్ల కోసం భారత ప్రభుత్వం నుండి సహాయాన్ని కోరినారు.

**సమీర్** (సొసైటీ ఫర్ అప్లయిడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ అండ్ రీసెర్చ్) :

- భారత ప్రభుత్వం 80 కోట్ల పెట్టుబడితో విశాఖపట్నంలో పర్యావరణ ప్రభావాల కోసం ఆర్&డి కేంద్రమును మంజూరు చేసింది.

**ఎన్ఐఇఎల్ఐటి** (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఐటి) :

- గ్రామీణ ప్రాంతంలో గ్రాడ్యుయేట్లకు ఐటి మరియు ఎలక్ట్రానిక్ రంగాలు రెండింటిలో ఉద్యోగాలు కల్పించారు.
- భారత ప్రభుత్వం తిరుపతి మరియు శ్రీకాకుళంలో రెండు కేంద్రాలను ప్రారంభించింది.

**ఈ ప్రగతి (ఏపియస్ఇఏ) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంటర్‌ప్రైజెస్ ఆర్కిటెక్చర్**

- ప్రథమంగా ఈ–ప్రగతి ప్రాజెక్టును విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం, రెవిన్యూ, పౌర సరఫరాలు, పట్టణాభివృద్ధి, ఆర్థిక, పోలీస్ మరియు పరిశ్రమలు శాఖలలో ప్రారంభించారు.
- ప్రభుత్వ యంత్రాంగమును పూర్తిగా కంప్యూటరీకరించాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించింది.
- ఈ–ప్రగతి పేరుతో చేపట్టాలని 2015 సెప్టెంబరు 5వ తేదీన తీర్మానం చేసారు. ఈ ప్రాజెక్టుకు 2358 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.
- ఈ–ప్రగతి పేరుతో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని 33 శాఖలు, 315 హెచ్.ఓ.డి.లు, 745 సేవలన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 1528 కోట్ల రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చగా మిగిలిన వ్యయమును ప్రపంచ బ్యాంకు సమకూర్చుతుంది.
- పాజెక్టు తొలిదశ 2016 చివరికి పూర్తి చేసారు.
- దక్షిణ ఆసియా దేశాలలోనే తొలిసారిగా ఇలాంటి కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారు.
- ఈ ప్రాజెక్టును మౌలిక సదుపాయాలు, పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, కార్మిక, మహిళ, శిశు సంక్షేమ, గృహ నిర్మాణం, ఇంధనం, నీటి పారుదల, రవాణా శాఖల్లో ప్రారంభించారు.
- మిగిలిన ప్రభుత్వ విభాగాల్లో 2017 డిసెంబరు నాటికి పూర్తిగా అమలు చేసారు.
- ఈ–ప్రగతిలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి పుట్టుక నుండి మరణం వరకు అవసరమైన సేవలన్నీ ధృవీకరించి ఖచ్చితమైన సమాచారంతో ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చు.
- ఇందులో ఓటర్ నమోదు వివరాలు, వాహనాలు, రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఉద్యోగాలు, వేతనాలు, ఆదాయ పన్ను చెల్లింపులు, పాస్‌పోర్ట్ వివరాలు పూర్తిగా లభించును.
- ఇందులో జనన ధృవీకరణ, చదువుకొనేటపుడు పాఠశాల, కాలేజి వివరాలు, ఉపకార వేతనాలు పొందిన మార్కులు, ప్రభుత్వ డేటాబేస్‌లో వివరాలను చూడవచ్చు.
- మరణం తరువాత ధృవీకరించిన వెంటనే అర్హులైన సంబంధీకులకు క్లైములు చెల్లింపులు, ఆస్థుల మ్యుటేషన్లు జరుగుతాయి.

**ఈ-ప్రగతి సాధించిన ఘనతలు :**

- ఒక రాష్ట్రం ఆమోదించిన అతిపెద్ద ఇ–గవర్నెన్స్ కార్యక్రమంగా ఇ–ప్రగతి నిలిచింది.
- దేశంలోనే మొట్టమొదటి చురుకైన సేకరణ ప్రక్రియగా పేరుపొందినది.
- ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్చర్‌ను రూపొందించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది.

**ఆంధ్రప్రదేశ్ ఫైబర్ గ్రిడ్ :**

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన సైబర్ గ్రిడ్‌ను ముఖ్యమంత్రి మరియు సిస్కో సిస్టమ్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జాన్ టి. ఛాంబర్స్ 2016 మార్చి 17న విశాఖపట్నంలో ప్రారంభించారు.
- దేశంలో ఇది మొదటి ఫైబర్ డిజిటల్ గ్రిడ్‌గా నిలిచింది. దీనిద్వారా ఇంటర్నెట్, కేబుల్, టెలీఫోన్ సేవలను అన్నింటినీ ఒకే వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తారు.

**డిజిటల్ పంచాయితీ పోర్టల్ :**

- విజయవాడలో 2015 డిసెంబరు 14న ప్రజలు నేరుగా తమకు అవసరమైన ధృవీకరణ పత్రాలను పొందుటకు డిజిటల్ పంచాయితీ పోర్టల్‌ను ప్రారంభించారు.
- డిజిటల్ పంచాయితీ పోర్టల్ ద్వారా వివాహ ధృవీకరణ పత్రం, ఆస్తి విలువ పత్రం, ఆస్థి మ్యుటేషన్, భవన నిర్మాణాలకు అనుమతులు లే అవుట్ అనుమతులు, ఇంటిపన్ను చెల్లింపులు, ఉపాధి హామీపనులు, జాబు కార్డులు ఇంకా అనేక సేవలను పొందవచ్చు.
- ఐటి శాఖ రూపొందించిన ఇ–స్పందన ద్వారా రాష్ట్రం నుండి గ్రామస్థాయి వరకు ప్రభుత్వ కార్యకలాపాల్లో గల సమస్యలను పోర్టల్ లాగిన్ ద్వారా పరిష్కరించు కోవచ్చు.

**ఇన్నోవేషన్-స్టార్టప్ పాలసీ విజన్ :**


- ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయాలి అనేది ఈ విధాన లక్ష్యం.
- ఇన్నోవేషన్ అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచస్థాయిలో టెక్నాలజీ స్టార్టప్ మరియు ఎకోసిస్టమ్‌ను సృష్టించవచ్చు.

**నిర్దేశించిన లక్ష్యాలు : 2019 జూన్ 30కి**

- ఇన్నోవేషన్ సంస్కృతిని అభివృద్ధి పరచడం
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ – విశ్లేషణ
- 100కు పైగా ఇంక్యుబేటర్స్‌ను స్థాపించడం.
- 5000 స్టార్టప్‌లకు అంకురార్పణ చేయడం
- 1 మిలియన్ చదరపు అడుగుల ఇంక్యుబేషన్ స్పేస్ అభివృద్ధిపరచడం
- ఇన్నోవేషన్ కోసం 1000 కోట్ల వెంచర్ క్యాపిటల్ సమీకరించుకోవడం.
- రాష్ట్రం నుండి ఒక బిలియన్ డాలర్ టెక్నాలజీ స్టార్టప్‌లను వృద్ధి చేయడం.

**నూతన పాలసీ విధానం :**

- షేర్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
- ఆక్సిలరేటర్స్
- హ్యూమన్ క్యాపిటల్
- ఫండింగ్ పాలసీ
- గుడ్ అడ్మినిస్ట్రేషన్
- ఇన్నోవేషన్‌లో భాగంగా తిరుపతిలో ఇన్నోవేషన్ & ట్రాన్స్‌ఫర్మేషన్ అకాడమీని ఏర్పాటు చేసారు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యాపారాల కోసం 100 కోట్ల రూపాయలతో ఇన్నో వేషన్ ఫండ్‌ను ప్రారంభించింది.



Dr.M.Reddi Ramu,
Proffessor
Viswam Engineering
College, Angallu

**రచనలకు ఆహ్వానం**

ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ , ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

## తెలుగుదేశం పంచాయతీలు, సర్పంచ్‌లకు పూర్వవైభవం తెస్తాం : ప్రత్తిపాటి



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కాగానే పంచాయతీలు, సర్పంచ్‌లకు పూర్వ వైభవం, వైకాపా ప్రభుత్వం లాగేసుకున్న గౌరవ, మర్యాదల్ని తిరిగి కల్పిస్తామని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో సోమవారం చిలకలూరిపేట మండలం 6వ క్లస్టర్ ఇన్‌ఛార్జులు, తెదేపా నాయకులతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా సమస్యలు, ఇతర విషయాలపై చర్చించారు. మండల, క్షేత్రస్థాయి నేతలు గ్రామ పర్యటనలతో ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. దేశానికి పట్టుకొమ్మల్లాంటి పల్లెసీమల్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశారని, వేల కోట్లు నిధులు మళ్లించి పంచాయతీల ఉసురు తీశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరో 4 నెలల్లో కొలవుదీరే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం పంచాయతీల అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని, గ్రామపెద్దలైన సర్పంచులకు అదే గౌరవమర్యాదలు దక్కేలా చేస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. పార్టీ సంస్థాగత పటిష్ఠతలో క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జుల బాధ్యతలు కీలకమని గుర్తించుకోవాలని ప్రత్తిపాటి పేర్కొన్నారు. స్థానిక నాయకులంతా కష్టపడి పనిచేయాలని, ఇప్పుడు పార్టీ కోసం కష్టపడే వారికి అన్ని విధాలా తగిన ప్రాధాన్యం ఉంటుందని గుర్తు చేశారు. పంచాయతీలు, స్థానిక సంస్థల్ని తిరిగి బలోపేతం చేస్తే ఆ ప్రయోజనాలు స్థానిక నాయకత్వాలకే ఉంటాయని అన్నారు. ఆ రోజు రావాలంటే ముందు వైకాపా అరాచాక పాలనకు పూర్తిగా చెల్లుచీటి రాయాలని, ఆ దిశగా ప్రజల్ని చైతన్యపరచటంలో గ్రామస్థాయి నాయకులదే కీలక పాత్రన్నారు ప్రత్తిపాటి. గ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనీ ఆయన సూచించారు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరగని స్థాయిలో వైకాపా ప్రభుత్వం, నాయకులు చేసిన అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించాలని ప్రత్తిపాటి అన్నారు. ఈ సమావేశంలో చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్, 6వ క్లస్టర్ ఇంచార్జ్ గంజి శ్రీనివాసరావు, మురికిపూడి గ్రామం నాయకులు, మద్దిరాల గ్రామం నాయకులు, గోపాల వారి పాలెం గ్రామం నాయకులు, పోతవరం గ్రామ నాయకులు, బొప్పూడి గ్రామ నాయకులు, కట్టుబడి వారి పాలెం గ్రామం నాయకులు, రాజాపేట గ్రామ నాయకులు, తాతపూడి గ్రామ నాయకులు, రామచంద్రాపురం గ్రామ నాయకులు, యడవల్లి గ్రామం నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన మాజీ సొసైటీ అధ్యక్షులు రమణయ్య



నాదెండ్ల, మేజర్‌న్యూస్: నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామానికి చెందిన గణపవరం సొసైటీ మాజీ అధ్యక్షులు, ఇర్లపాడు ఎంపీటీసీ భర్త, వైస్సార్సీపీ నాయకులు ఆలూరి రమణయ్య సోమవారం జనసేనపార్టీ లో చేరారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, రమణయ్యకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ జగన్ పాలనపై ప్రజలు, ఆ పార్టీ నాయకులు విసుగు చెందారని అన్నారు. రాజారమేష్ మాట్లాడుతూ జనసేనపార్టీ, టీడీపీ ల పొత్తును అందరూ బలపరుస్తున్నారని అన్నారు. రమణయ్య మాట్లాడుతూ రాష్ట్రములో జగన్ పరిపాలన, అతని నాయకత్వం పై మెజారిటీ నాయకులు అసంతృప్తి తో ఉన్నారని, అందుకు జనసేనపార్టీ లో చేరి రానున్న సర్వత్రా ఎన్నికలలో జనసేన టీడీపీ గెలువుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, జనసేనపార్టీ నాయకులు షేక్ మునీర్ హసన్, లీలా కిషోర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ ఆత్మీయ విందులో మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని సంజీవ నగర్ లో 33 వ వార్డు కౌన్సిలర్ కొచ్చర్ల విజయలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొచ్చర్ల కిషోర్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడును కౌన్సిలర్ విజయలక్ష్మి, కిషోర్ కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయుడు తో పాటు పలువిరు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీవీ టెక్నీషియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

వినుకొండ మేజర్‌న్యూస్: స్థానిక ఏనుగు పాలెం రోడ్డులోని మిర్చియార్డ్‌లో నియోజక వర్గ టీవీ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక, ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆత్మీయ సమావేశం అనంత రం వారి ఆధ్వర్యంలో నియోజకవర్గ టీవీ టెక్నీషియన్ల ఎన్నిక నిర్వహించారు. కార్యక్ర మంలో టీవీ టెక్నీషియన్స్ అందరూ ఉత్సా హంగా పాల్గొని తమ ఓటు హక్కు విని యోగించుకోని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా గా దద్దాల ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్‌గా భాస్కర్, కార్యదర్శిగా సిహెచ్.చిన్న ,జాయింట్ సెక్రటరీ గాఎమ్.శ్రీనివాస్, ట్రెజరర్‌గా జయరావులను ఎనుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## వికసిత్ భారత సంకల్ప యాత్రను వైయస్సార్సీపియాత్రగా చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి : బిజెపి

### జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన పల్నాడు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మేడం రమేష్



వినుకొండ మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలను భారత సంకల్ప యాత్ర ద్వారా డిజిటల్ వ్యాన్ ద్వారా ప్రజలకు తెలియజేసేందుకు సోమవారం వినుకొండ నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలో ప్రారంభమైంది. కార్యక్రమంలో స్టేజి బ్యానరు వైసిపి నాయకులతో వేసి వేదికపైకి వైఎస్ ఆర్సిపి నాయకులను కూర్చోబెట్టడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం ఈ ఘటనపై ఇప్పటికే ప్రోగ్రాం దగ్గర తీసిన ఫోటోలు తోపాటు జిల్లా కలెక్టర్ వారికి మరియు జిల్లా పంచాయతీ ఆఫీసర్ గారికి ఫిర్యాదు చేయడమైనది మరలా సాయంత్రం నాలుగు గంటలకు పోట్లూరు గ్రామంలో జరగవలసిన విడిచిత సంకల్ప యాత్రను మధ్యాహ్నం ఒకటిన్నర ప్రారంభించి మూడు గంటలకి ముగించారు. కనీసం మోడీ ప్రజల కోసం ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను కూడా ఆయా శాఖల వారు చెప్పడం లేదు ప్రజల నుండి అప్లికేషన్లు స్వీకరించడం లేదు ఈ రకంగా అధికారులు వైఎస్ఆర్సిపికి అనుకూలంగా మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకిపోకుండా చేస్తున్న అధికారులపై ఈ ప్రోగ్రాం కోఆర్డినేటర్లపై చర్యలు తీసుకుని నోడవాల్సింది వెంటనే మార్చాలని చెప్పి వినుకొండ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తా ఉంది. ఈ ప్రకటనపై సంతకాలు చేసినవారిలో పల్నాడు జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ మేడం రమేష్ సేవలు మండల బిజెపి అధ్యక్షులు పూరేటి పేరయ్య జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు జెడ్డా లక్ష్మీనారాయణ జిల్లా ఓబీసీ మోర్చ కార్యదర్శి పాలడుగు రాజు తదితరులు ఉన్నారు.

## కేజీబీవీ విద్యార్థికి పాముకాటు ఘటనపై స్పందించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పద్మావతి

నకరికల్లు, మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన నకరికల్లులోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఈనెల 19వ తేదీ సాయంత్రం 8వ తరగతి చదువుతున్న సయ్యద్ సమీరా అనే విద్యార్థిని స్కూల్ వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో ఉతికిన దుస్తులు ఆరేసు కునేందుకు వెళ్లిన సమయంలో పాము కాటుకు గురైంది. ఈ విషయాన్ని ఉపాధ్యా యురాలు తల్లిదండ్రులకు తెలపగా వారు స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ వద్ద ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం బాలికను మెరు గైన వైద్యం కోసం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స అనంతరం సమీరా రెండు రోజులుగా మందులు వాడుతున్నప్పటికీ అస్మాత్తుగా శనివారం మధ్యాహ్నం నీరసంతో కళ్ళు తిరిగి పడిపోవడంతో తల్లి దండ్రులు మరలా నరసరా వుపేట ప్రభుత్వ వైద్యశాలకు తీసుకుని వెళ్లారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కస్తూర్బా గురుకుల పాఠశాలలో బాలికలు ఆరేసుకునే ఖాళీ



స్థలంలో లైట్లు కూడా లేవని అందువలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని విద్యా ర్థులు ఆరోపిస్తున్నారు.

ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మా వతి స్పందించారు. తక్ష ణమే విచారణ జరిపి నివేదిక అందించా లని పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేసినట్లు పద్మావతి పేర్కొన్నారు.